
తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
## ఖమ్మం
బుధవారం 15-5-2024 పేజీలు : 6



## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి మంత్రి తుమ్మల కృతజ్ఞత లేఖ.

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన ప్రజానీకం కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు...

4లో



# మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా!

## ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.:** ఖమ్మం పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైందని, తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ "ఓట్ల సునామీ" సృష్టించిన సరికొత్త చరిత్రలో "నేను సైతం" భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపే ందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివా సరెడ్డికి, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకి, పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కి, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమట్టా రాగమయికి, వైరా శాసనసభ్యులు శ్రీరామదాసు నాయక్‌కి, అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీజారే ఆదినా రాయణకి, కొత్త గూడెం శాసనసభ్యులు శ్రీ కూనం నేని సాంబశివరావుకి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా ను అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ %వి% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను అన్నారు. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా నని. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాటిస్తున్నానని వారు తెలియజేశారు.




## ఈవీఎం యంత్రాల ను స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు ప్రక్రియ పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్డ్, స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్ లో సిసికెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూం ల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. తిరుమలాయపాలెం జడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ సహాయం అరవింద్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నామ గెలుపు ఖాయం నామా నాగేశ్వరరావు

- ఖమ్మం ఓటర్లు చైతన్యవంతులు...విజ్ఞులు
- నామ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారు
- విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు
- పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య




**ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.:** ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతమైన వారు.... విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారు.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడింది... తాను మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ఏ గ్రామం వెళ్లినా కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి, మద్దతుగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ రోడ్డు షో సందర్భంగా కూడా భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఓటు మాత్రం సైలెంట్ గా వేశారని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల కాలంలో తాగు, సాగు నీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని,

మిగతా 2లో

# ఇండియా కూటమిదే అధికారం

- ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి రఘురాం రెడ్డి అత్యధిక మెజార్టీ రావడం ఖాయం
- తెలంగాణలో లోక్ సభ స్థానాలు 12 గెలవబోతున్నాము
- వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్



**వైరా, మే 14 ( ప్రజా జ్యోతి):** ఇండియా కూటమి బలపరిచిన ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి కి ఓటు వేసి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దేశంలో నాలుగు దఫాలుగా ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలు చూస్తుంటే విశ్లేషకులు సర్వేలన్నీ ఇండియా కూటమిదే అధికారమని చెప్తున్నాయి. వివిధ పార్టీ వర్గాలు ప్రొఫెసర్స్, నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర, మరియు భారత్ జోడో న్యాయ యాత్ర లాంటివి దేశం మొత్తం తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజలను చైతన్యం చెయ్యడంలో విజయం సాధించారు. పాదయాత్ర యెక్క ఫలితం వచ్చే నెల 4 వ తారీఖున తెలుస్తుంది దేశ సంపదను ప్రజలకు ఎలా పంచలో కాంగ్రెస్ పార్టీ కి రాహుల్ గాంధీ కి తెలుసు అన్నారు. ఇండియా కూటమిని అధికారంలోకి తేవడం కోసం కష్టపడిన మన ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ రేపు ప్రధానమంత్రి కాబోతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, నాయకులు వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా నియోజకవర్గంలో ఉన్న మండల అధ్యక్షులు ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మలోత్ మంగిలాల్ నాయక్, రాంపూడి రోశయ్య, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గొల్లపూడి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, మోరంపూడి బాబు, బిడికె వెంకటరత్నం, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావురి శబరినాథ్, గుడిపూడి సురేష్, షేక్ జానీ, చప్పిడి వెంకటేశ్వర్లు, షేక్ అఫ్జల్, షేక్ అన్వర్, పమ్మి వెంకయ్య, దురిశెట్టి నరసింహారావు, షేక్ ఖమ్మం వీరా, రాచర్ల శీను, బండారు నాగరాజు, సత్తెనపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కృషి మీదే...విజయం మీదే

**మీడియా సమావేశంలో కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**




**సత్తుపల్లి, ఆర్ సి, మార్చి 14:(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కృషి చేసిన సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ,సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పిలుపుమేరకు కాంగ్రెస్ జెండా మోస్తూ ఎండను సైతం లెక్కచేయకుండా పార్టీ విజయానికి సహకరించిన ఏ కార్యకర్తను మర్చిపోనని గ్రూపు రాజకీయాలు చేసే వారికి తమ సహకారం ఉండబోదని అన్నారు. 80 శాతం ఓటింగ్ సహకరించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ తమ గెలుపుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి, చలగళ్ల నరసింహారావు, ఉడతనేని అప్పారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్ పాషా, మరియు ఐదు మండలాల కాంగ్రెస్ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# సోందుమియా మృతదేహాని కి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**ముదిగొండ మే 14(ప్రజా జ్యోతి) :** సిపిఎం నాయకులు మండల కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ సొందుమియా (55) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా అన్ ఓ నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,వైస్ ఎంపీపీ మంకెన దామోదర్ సోందుమియా మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు మృతుడు సొందుమియాకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈకార్య క్రమంలో సిపిఎం మండల నాయకులు మందరపు వెంకన్న, వేల్పుల భద్రయ్య, మద్దినేని దశరథ రామయ్య,యం0ద్రపల్లి రవికుమార్, నెమిలి సైదులు, పుచ్చకాయ లక్ష్మయ్య,బట్టు రాజు, మెట్టెల సతీష్, ఇరుకు నాగేశ్వరరావు, యద్రాతి సీతయ్య,మందరపు పద్మ కాంచాని లింగయ్య వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# నామ గెలుపు ఖాయం నామా నాగేశ్వరరావు

(మొదటి పేజీ తరువాయి)

ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తమకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు ..రేయింబవళ్లు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఇంచార్జ్లు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ మచ్చలేని నాయకుడని, అత్యధిక మెజార్టీతో నామ గెలవ బోతున్నారని చెప్పారు. సామాజిక వర్గాలు, పార్టీలకతీతంగా నామ కు ఓట్లు వేశారని, ఆయన మంచి మెజార్టీతో గెలవబోతున్నారన్న నమ్మకం ఉందన్నారు.కేసీఆర్ మార్గ దర్శకత్వంలో నామ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి కూడా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హరీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకం ంల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఉప్పల వెంకట రమణ, కూరాకుల నాగ భూషణం, బిచ్చాల తిరు మలరావు, పగడాల నాగరాజు,ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు గోపాల్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లపోతు ప్రసాదరావు

**మధిర మే 14 ప్రజా జ్యోతి :** పట్టణం ఆర్యవైశ్య ప్రముఖులు, మధిర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్, మధిర సేవా సమితి అధ్యక్షులు, ప్రముఖ జర్నలిస్ట్ పల్లపోతు ప్రసాద్ రావు 20 కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆయనకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు ఈ సందర్భంగా పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది అని అన్నారు.. పల్లపోతు ప్రసాద్ తో పాటు పబ్బతి రమేష్, జంగాల మురళి, కేతేపల్లి ఉపేందర్, ఆత్మకూరు చంద్ర శేఖర్, కేతపల్లి సరోజ, మిట్టపల్లి సీతారాములు, కతరొజు రాజబ్రహ్మం, రామారావు, లక్ష్మణ్, నవీన్, వంశి, పి కార్తీక్, కొత్తూరు రమేష్ , ఎండి నజీర్, బింగి వసంత్ కుమార్ కే సుధాకర్ కే శ్యాంప్రసాద్ తదితర 20 కుటుంబాలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా కౌన్సిలర్ కోన ధని కుమార్ మునుగోటి వెంకటేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ అనిల్ నెహ్రూ, పారుపల్లి విజయ్, చేకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ, టీవీ రెడ్డి, మాగం, ప్రసాద్ కోనా నరసింహారావు, సిద్ధం శెట్టి సందీప్, ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి మరియు మధిర పట్టణ వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# గాలివాన బీభత్సానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు కూలిన చెట్లు

**తిరుమలాయపాలెం,, మే 14, ప్రజా జ్యోతి :** ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై తిరుమలాయపాలెం మండలం గోపాయి గూడెం స్టేజి వద్ద గాలి వాన బీభత్సానికి చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి, మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సాధారణ జన జీవితాల్ని స్తంభింప చేసింది. ఎండవేడిమి నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. ఈదురు గాలుల ధాటికి ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై చెట్లు మధ్యకు విరిగి కూలిపోయాయి రోడ్డుపై చెట్లు పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది . మండలంలో వివిధ గ్రామాల్లో 60 విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగిపోవడంతో, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చెట్లు పెద్ద ఎత్తున కూలిపోయాయి చెట్ల దగ్గర ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి చొరవతో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్ తమ సిబ్బందితో మరమత్తులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి విరిగిన పడిన చెట్లు, విద్యుత్ స్తంభాలు తొలగిస్తు ఏర్పాట్లను చక్కదిద్దుతున్నారు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ రవికుమార్, సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.







# విద్యకు మించిన సంపద లేదు

**రామభక్త సీతయ్య కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్**

**రాష్ట్ర మూడో ర్యాంకర్ పాగి శశాంక్ కి ఘన సన్మానం**



**మధిర మే 14 ప్రజా జ్యోతి :** చదువుకు మించిన సంపద లేదని మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం సుబ్బారావు, గడ్డం శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 466 మార్కులతో మూడవ ర్యాంకు సాధించిన పాగి శశాంకును మంగళవారం మధిరలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మార్కులు, ర్యాంకులే కాకుండా చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, మానవ సంబంధాలను పెంపొందించుకోవాలని వారు సూచించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు శశాంక్ భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి ఆంధ్రప్రభ మధిర స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామిని విద్యార్థి ర్యాంకు సాధించడంలో వెన్నంటి ఉండి ప్రోత్సహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.

# అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు**



**మధిర మే 14 ప్రజా జ్యోతి :** పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు తెలిపారు ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సోమవారం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో మధిర మరియు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్, సిపిఎం, సీపీఐ, టీజేఎస్ నాయకులకు, మరియు తెలుగు తమ్ముళ్లకు మరియు పార్టీలకతీతంగా అభ్యర్థిని ఆదరించి ఆయన గెలుపు కోసం ఓటు వేసి కృషిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే ఫలితాలలో ఆయన భారీ మెజార్టీతో గెలుపొంది స్థానిక సమస్యలను ఢిల్లీ పార్లమెంట్లో పోరాడి ఆయా సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తారని ఆయన పాలనలో ఖమ్మం పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు నాయకులు కార్యకర్తల అండదండలతో ఖచ్చితంగా అభివృద్ధి సాధిస్తుందని ఈ సందర్భంగా ఆయన తన ధీమ వ్యక్తం చేశారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి

**దాడులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.**



**తిరుమలాయపాలెం, మే 14, ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని మేడిద పల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్, పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో కలిసి వారు పరామర్శించారు. ప్రశాంతమైన రాజకీయాలకు చిరునామాగా ఉన్న మన ఖమ్మం జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదని కాంగ్రెస్ నాయకులను వారు కోరారు.

ఎన్నికల సమయంలో నిన్న తిరుమలాయపాలెం మండలం మేడిద పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బండ్ల రమేష్, వీరబాబు, వరిగడ్డి సాగర్ లు కాంగ్రెస్ పార్టీ చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కార్యకర్తలను బిఆర్ఎస్‌పార్టీ నేతలు పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఆలు దాసు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బండ్ల విజయ, సురేష్, ముదిరెడ్డి, లచ్చిరెడ్డి, ఆర్మీ రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు

**రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి**



**తిరుమలాయపాలెం, మే 14, ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలోఖమ్మం కాబోయే పార్లమెంట్ సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ముందస్తుగా హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు, పాలేరు నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త మద్దినేనిబేబీ స్వర్ణ కుమారి వారి వెంట తిరుమలాయపాలెం జడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ సహాయం అరవింద్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ సాధారణ ఎన్నికల పత్రాల పరిశీలన పూర్తి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి.: లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను



పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, అధికారులు, అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాడ్ బైండింగ్ కార్మికుల మధ్య ఘర్షణ కర్రలతో దాడి

తిరుమలాయపాలెం, మే 14, ప్రజా జ్యోతి : మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రాడ్డు బైండింగ్ భవన కార్మికులు రాయేండ్ల రామకృష్ణ, రాయేండ్ల ముత్తయ్య పై విచక్షణారహితంగా దాడి చేసిన అదే గ్రామానికి చెందిన రాయేండ్ల నరేందర్, రాయేండ్ల శ్రీను, రాయేండ్ల రవి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీరంతా ఒక భవనానికి స్లాబ్ వేయడానికి రాడ్డు బైండింగ్ చేసి సిద్ధం చేశారు ఆ భవన యజమాని ఉల్సా 500 ఇవ్వగా వీరంతా కలిసి పంచుకున్నారు ఈ క్రమంలో రాయేండ్ల నరేందర్, శ్రీను, రవి మాకు ?100 తక్కువగా ఇచ్చారని పెట్రోల్ కొట్టించుకోవడానికి వెళ్తున్న రామకృష్ణ, ముత్తయ్య లను ద్విచక్ర వాహనం ఆపి ఘర్షణ పడ్డారు తరువాత ఎవరి ఇండ్లకు వారు వెళ్ళిపోయారు అట్టి విషయాన్ని మనసులో పెట్టుకున్న రాయేండ్ల నరేందర్, శ్రీను, రవి రాయేండ్ల రామకృష్ణ, ముత్తయ్య ఇంటి మీదకు వెళ్లి దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేశారు రామకృష్ణ, ముత్తయ్య కు తీవ్ర గాయాలయ్యాయి రామకృష్ణ ముత్తయ్యలను హుటాహుటిన హాస్పటల్ కు తరలించారు. ఇట్టి విషయమై స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి మంత్రి తుమ్మల కృతజ్ఞత లేఖ.

ఖమ్మం ప్రతినిధి మే 14 ప్రజా జ్యోతి: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచి సోనియమ్మ రాహుల్ గాంధీ...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం పై విశ్వాసంతో.. తెలంగాణ ప్రగతి కోసం మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున భారీ మెజార్టీ తో కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచిన ప్రజానీకానికి.. రైతాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ కృతజ్ఞత లేఖరాశారు.

- ప్రియమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలారా నాలుగు దశాబ్దాలుగా నా రాజకీయ జీవితంలో వెన్నంటి ఉండి రాజకీయ సమీకరణాలు మారినప్పుడల్లా నా నిర్ణయం కు అండగా ఉంటూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం భాగస్వాములు గా ఉంటూ, ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియమ్మ రాహుల్ గాంధీ...రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ నీ భారీ మెజార్టీ తో గెలిపించి ప్రజా తీర్పు ఇచ్చారు.
- ఐదు నెలల కాలంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు అవుతున్న తీరు.. ప్రజా సంక్షేమ పాలన.. ప్రజా పాలన చూసిన మీరు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంతో విశ్వాసం తో మద్దతుగా నిలిచిన మీకు నా కృతజ్ఞత లు తెలియజేస్తున్నాను ఈ ఎన్నికల ప్రచారం లో తిరిగినప్పుడు గత నలభై ఏళ్ల నా రాజకీయ జీవితంలో నేను చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఫలితాలు ఇచ్చాయో ...ఇంకా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ప్రజా క్షేత్రంలో చూశానన్నారు.
- భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో పూజ్యులు ఎన్టీఆర్ ఆశీర్వాదం తో నా రాజకీయ ప్రస్థానంలో .....నలభై ఏళ్లుగా నా ఆశయం నా సంకల్పం గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడమే లక్ష్యం అన్నారు.

### ౼నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్టీఆర్....చంద్రబాబు

కేసీఆర్....ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న నేను ఈ టర్మ్ లో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నా రాజకీయ లక్ష్యం గా ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాలని విశ్వాసంతో ఉన్నానన్నారు నేను గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు వాటి ఫలితాల గూర్చి ప్రజలు చెబుతుంటే పదవులు శాశ్వతంకాదు చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయనీ రుజువైందన్నారు. గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలంగా మార్చే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం ఈ వానాకాలం సీజన్ లోనే గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించే లింక్



ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం, యావత్ తెలంగాణ కే ఉమ్మడి ఖమ్మం జిల్లా ను పామాయిల్ హబ్ గా మార్చడం నా లక్ష్యం అన్నారు. పామాయిల్ సాగుతో రైతును రాజుగా మార్చేలా కాంగ్రెస్ పాలన అందిస్తామన్నారు. రైతులకు మేలు చేసేందుకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ పూర్తి చేసి ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తాం అన్నారు. పామాయిల్ రైతులకు అవసరం ఉన్న చోట పామాయిల్ ఫ్యాక్టరీ లు ఏర్పాటు చేస్తాం అన్నారు.జాతీయ రహదారు లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రగతి బాటలో నిలుపుతామన్నారు.

### అమరావతి టూ జగదల్ పూర్, సూర్యాపేట టూ రాజమండ్రి..,

### కోదాడ టూ కురవి,

కొత్తగూడెం టూ హైదరాబాద్ వయా ఇల్లందు జాతీయ రహదారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుదిక్కులా జాతీయ రహదారుల ఏర్పాటు తో ప్రజానీకం ప్రగతి పథంలో విశ్వాసం తో ఉన్నారన్నారు. గోదావరి జలగండం లేకుండా గతం లో నిర్మాణం చేసిన కరకట్ట భద్రాద్రి కి శ్రీ రామ రక్ష గా నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కరకట్ట విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయడం ఈ వానాకాలం నాటికి కరకట్ట విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు. ఖమ్మం నగరానికి మున్నేరు వరద గండం లేకుండా రేవంత్ రెడ్డి సర్కార్ రక్షణ గోడలు నిర్మాణ పనులు త్వరితగతిన సాగుతున్నాయి అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ గా ప్రచారం లో నా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు గతంలో నేను చేపట్టిన అభివృద్ధి పనులు పట్ల ప్రజలు చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపినపుడు ఓ నాయకుడు గా ప్రజా జీవితంలో ఎంతో సంతృప్తి ఇచ్చింది అన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజా సేవ చేసే భాగ్యం దక్కింది....మంత్రి పదవంటే హంగామా ఆర్భాటం కోసం కాదు ప్రజా జీవితంలో మార్పు వచ్చేలా ఏజెన్సీ ప్రాంత వాసులను నాగరిక సమాజం వైపు అడుగులు వేసేలా నలభై ఏళ్ల నా రాజకీయ జీవితం లో నా ఆశయం నెరవేరిన సంతోషం కనిపించిందన్నారు.

### భద్రాచలం డివిజన్ లో

కూనవరం,....తాలిపేరు,... వెంకటాపురం హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణం....జాతీయ రహదారుల నిర్మాణం తో పల్లెలు ప్రగతి బాట పట్టగా మానవ వికాసం వెల్లివిరిసింది అన్నారు.

### గ్రామాలకు రహదారులతో విద్యా....వైద్యం

అగ్రి....మార్కెటింగ్.....రిటైల్ మార్కెట్ అందుబాటు లోకి వచ్చిందన్నారు. గుండాల ఏజెన్సీ లో గతం లో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఫలితాలు ఇచ్చాయి ఏ విధంగా తమ జీవితాల్లో మార్పు వచ్చింది ఆదివాసీ గిరిజనులు నన్ను కలిసి వారి సంతోషం వ్యక్తం చేస్తుంటే నా కళ్ళల్లో ఆనంద భాష్పాలు...నా రాజకీయ లక్ష్యం నెరవేరిన సంతోషం నన్ను తడిమిందన్నారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో నాగరిక సమాజం కు దూరంగా ఉన్న ఆదివాసీలు కొండ రెడ్లు జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం నిరంతరం సాగుతూనే ఉందన్నారు. పోడు వ్యవసాయం చేసే రైతులకు కష్టాలు లేకుండా కాంగ్రెస్ పాలనలో సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఆదివాసీ గిరిజన మైనార్టీ ల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి పాలనలో ఆరు గ్యారంటీ పథకాలు వెలుగులు నింపే కార్యక్రమాలు సాగేలా.....కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం తో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి జై కొట్టిన ప్రజానీకం కు ....సోనియమ్మ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో తెలంగాణ ప్రగతి పథంలో దేశానికే మార్గదర్శి గా నిలుస్తుంది అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ లోనే అభివృద్ధిలో తనదైన ముద్ర వేసేలా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం తో పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.